ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

Telephone 4343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	కార్యాలయం ద్వారా
	రూ.	రూ.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

పబ్లిక్ టెలిఫోన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 11 :: సంచిక 176 | విజయవాడ, డిసెంబరు 28, 1970 సోమవారం | 6 పేజీలు :: 12 పైసలు

సిరీటోన్
ఉత్తమము, రుచికరము
అయిన పోషకాహారము
సిరీస్ వారి
ఉత్పత్తి

లోకసభ రద్దు: కొత్తగా ఎన్నికలు



ఆసియా క్రీడోత్సవాలలో గెలుపొందిన మల్లయుద్ధ ప్రవీణుడు శ్రీ బాంగ్లిరామ్ ఢిల్లీలో రాష్ట్రపతి శ్రీ గిరిని కలుసుకున్నప్పటి చిత్రం

అత్యవసర సమావేశంలో కేంద్ర మంత్రివర్గం నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27—

లోకసభను రద్దుచేసి, కొత్తగా ఎన్నికలు జరిపించాలని రాష్ట్రపతికి సిఫారసు చేయాలని కేంద్ర మంత్రివర్గం నేడు నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

స్వల్ప వ్యవధిలో ప్రధాని ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రివర్గ అత్యవసర సమావేశం ఈ నిర్ణయం గైకొన్నది.

కేంద్ర మంత్రివర్గ నిర్ణయాన్ని నేడు రాత్రికి రాష్ట్రపతికి తెలియజేస్తారు.

ఉత్తర వియత్నాంలోని అమెరికన్ యుద్ధ ఖైదీల జాబితా

న్యూఢిల్లీ డిసెంబర్ 27— ఉత్తర వియత్నాంలో ఇన్నాళ్ళు అమెరికన్ యుద్ధ ఖైదీల జాబితా వివరాలను హనోయి ప్రభుత్వం భారత ప్రభుత్వానికి పంపింది.

1964 నుంచి 1969 వరకు పట్టుబడిన అమెరికన్ యుద్ధ ఖైదీల సంఖ్య 368.

భారత ప్రభుత్వం ఈ జాబితాను అమెరికా ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తున్నది.

అమెరికన్ పెంటగాన్ శ్రీ ఎడ్వర్డ్ కెన్నెడీతోపాటు ఈ జాబితాను అట్లాంటిక్, ప్రెస్ సర్వీసులకు కూడా అందజేయడం జరిగింది.

పారిస్‌లో వున్న ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గానికి చెందిన బోయ్ అధికారి ఈ జాబితా నిచ్చినట్లు చెప్పారు.

టర్కీ ప్రధానిపై హత్యా ప్రయత్నం

విద్యార్థుల చర్య

ఇస్తాంబుల్, డిసెంబర్ 27 — టర్కీ ప్రధాని శ్రీ సులేమాన్ డెమిరెల్‌పై జరిగిన హత్యా ప్రయత్నం, భద్రతా దళాల జాగ్రత్త వలన విఫలం చెందింది.

శ్రీ డెమిరెల్ కారు అని భ్రమించి, యీ ప్రయత్నం చేసినవారు పేలిన మోలాటోవ్ కాక్‌టెయిల్ (చేతి బాంబు) వలన మరి ఏ గాయాలు తగలలేదు.

ఇస్తాంబుల్ యూనివర్సిటీ ఆవరణలో దాడివలసిన అయిన కారణం, తుది క్షణంలో భద్రతా దళాల అధికారులు మరో మార్గం వైపుకి మళ్ళించగా, పేలిన కాక్‌టెయిల్ వలన కారు మంత్రి శ్రీ నిహాత్ మెంకెసి కారుపై వచ్చి పడింది.

ఇస్తాంబుల్ పోలీసు ప్రధానాధికారి శ్రీ అక్యుర్కాట్. అతివాద ఎడమకి చెందిన విద్యార్థులే ఈ హత్యా ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇస్తాంబుల్ పశ్చిమ విద్యాలయం డెమిరెల్ ప్రభుత్వానికి గుండెలో బల్లెం వంటిది.

లోకసభకు, బెంగాల్ అసెంబ్లీకి ఎన్నికలు

కొత్త కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

అభ్యర్థుల జాబితాలపై తుది నిర్ణయానికి జనవరి ఆరవ తేదీన తిరిగి సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 27—

లోకసభకు జరిగే మధ్యంతరం ఎన్నికలతోపాటే పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికలు కూడా జరుగుతాయి.

కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నే డిక్కడ సమావేశమైన సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలియజేస్తున్నారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ జగజీవన్‌రామ్ ఒక రోజు కలకత్తా యాత్ర ముగించుకొని తిరిగి రాగానే పార్లమెంటరీ బోర్డు రెండు గంటల సేపు సమావేశమైంది.

ఉత్తరప్రదేశ్, జమ్మూ-కాశ్మీరులలో మధ్యంతరం ఎన్నికలలో లోకసభకు ఎక్కువ స్థానాలను సంపాదించే దృష్ట్యా ఈ రాష్ట్రాలలో అనుసరించదగిన ఎన్నికల వ్యూహాన్ని గురించికూడా పార్లమెంటరీ బోర్డు సవివరంగా చర్చించింది.

మధ్యంతరం ఎన్నికలను జరిపే ప్రయత్నాలలో బోర్డు రాష్ట్రాలవారీగా జరుపుకున్న చర్చలలో పలు చర్చలు మొదటి సారి ప్రత్యేక ఆహ్వానితులుగా పలు సమావేశానికి జమ్మూ-కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్, యు.పి. పార్టీ అధ్యక్షుడు శ్రీ త్రిపాఠీ హాజరైనారు.

అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన పార్టీ అభ్యర్థుల జాబితాలను పరిశీలించి తుది మెరుగులు దిద్దేందుకు పార్లమెంటరీబోర్డు జనవరి ఆరవ తేదీ మరల సమావేశం కావాలని నేడు నిర్ణయించారు.

ఎన్నికలు బెంగాల్ శాసనసభ ఎన్నికలకు పార్టీ అభ్యర్థుల జాబితాను కూడా జనవరి 10 నాటికి సిద్ధంచేస్తారని తెలుస్తున్నది.

వర్కింగ్ కమిటీ సమావేశం

రాష్ట్రంలోని పరిస్థితి చర్చించేందుకు బోర్డు జనవరి ఆరవ తేదీన తిరిగి సమావేశమవడానికి ముందు పార్టీ వర్కింగ్ కమిటీ మరొకసారి సమావేశం కావాలని కూడా నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశం కూడా జనవరి ఆరవతేదీనే జరుగుతుంది.

యు.పి. ప్రదేశ్ ఎన్నికల సంక్షోభం జనవరి ఒకటవ తేదీన సమావేశమవుతుంది. ఈ సమావేశాన్ని ఇందిరా గాంధీతో సమావేశం జరిపేందుకు వీలుగా ఢిల్లీలోనే ఏర్పాటుచేస్తున్నట్టు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు లోధీకు తెలియజేశారు.

రాజకీయ పరిస్థితి

దేశంలో సాధారణ పరిస్థితి, కాంగ్రెసు పార్టీలో అధికారంలో వున్న రాష్ట్రాలలో పార్టీ పరిస్థితిని గురించి కూడా బోర్డు సమీక్షించింది.

"పశ్చిమ బెంగాల్‌కు సుస్థిర ప్రభుత్వం"

ప్రజాస్వామిక శక్తులలో సహకారానికి పాత కాంగ్రెస్ సంసిద్ధం

కలకత్తా డిసెంబరు 27 — పశ్చిమ బెంగాల్‌లో అస్థిరప్రాయమైన సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు ప్రజాస్వామిక, సెక్యులర్ పార్టీలతో సహకరించడానికి తాము రాష్ట్ర పాత కాంగ్రెస్ సిద్ధమని ప్రకటించింది.

అయితే కమ్యూనిస్టుల మతతత్వ పార్టీలు స్వంత పద్ధతిలో పొత్తులద్వారా ఐక్యసంఘటన పేరుతో తమ రాజకీయాలనే కొనసాగించే విషయంలో వచ్చే ఎన్నికలలో 280 శాసనసభ స్థానాలలోనూ పార్టీ ప్రత్యేకంగానే పోటీచేస్తుందని కూడా స్పష్టం చేసింది.

రాష్ట్ర పార్టీ రాజకీయ మహాసభ ఇక్కడి జరుగుతుంది. ప్రజాస్వామిక శక్తులను ప్రతిఘటించడానికి ఏకాంత ప్రాతిపదికపై ప్రజాస్వామిక శక్తుల ఐక్యతను పాటించాలని లోక్ సభ సి.పి.ఎం. ఇచ్చిన పిలుపుకు ఆమోదం తెలుపుతూ మహాసభ ఒక తీర్మానం ఆమోదించింది.

లోకం తీరు

"కలకత్తాలో గ్రాడ్యుయేట్ బూట్‌పాలిష్ చేస్తున్నాడట!"

"మనమూ, చదువు పూర్తి అవగానే, ఏ బొంబాయికో, కలకత్తాకో వెడితే మంచిది. ఇక్కడైతే చదువు: న్నారుగా, మీరేం చేస్తారులే అంటాడు!"

ఆంధ్రప్రదేశ్‌లో సర్వీసుల ప్రాంతీయకరణ పథకం

ప్రాథమిక ప్రతిపాదనలు జనవరి మొదటి వారం నాటికి సిద్ధమయ్యే సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 26—

ఆంధ్రప్రదేశ్‌లోని సర్వీసుల ప్రాంతీయకరణ పథకానికి సంబంధించిన ప్రాథమిక ప్రతిపాదనలు వచ్చే జనవరి మొదటి వారంనాటికి సిద్ధమౌతాయని ఇక్కడ తెలియవచ్చింది.

గత వారం ఎర్రమంజిల్ నివాస కార్యదర్శి ఏర్పాటు చేసిన కనీసం కొన్ని కార్యాలయాల సమావేశంలో ప్రాంతీయకరణ ఎలా గురించి స్థూలంగా చర్చించారు. మొత్తం పథకం జనవరి నెలాఖరుకు తయారౌతుందని భావిస్తున్నారు. పథకం తయారైన తరువాత అందులో అవసరమైన ఉత్తర్వులను అందుకు సంబంధించిన సర్వీసు నిబంధనలను ప్రభుత్వం జారీచేస్తుంది.

గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులకు ఉద్యోగులకు ఈ పథకం వర్తిస్తుంది. కాలం అధికారులు మినహా, అన్ని గెజిటెడ్ సర్వీసులు, నిబంధనలు ఒక రాష్ట్రవ్యాప్తంగా వున్నవి సంస్థలలోని సర్వీసులను ప్రాంతీయం చేస్తారు. ప్రాంతీయ స్వభావం కలిగిన సర్వులు అన్నింటిని ప్రాంతీయం చేస్తారన్న మాట.

ఉదాహరణకు, పబ్లిక్ వర్క్స్ శాఖలో సూపరింటెండింగ్ ఇంజనీర్ల స్థాయివరకు అన్ని సర్వీసులు ప్రాంతీయం చేస్తారు. అమ్మకం పన్ను శాఖలో డిప్యూటీ కమిషనర్ల స్థాయివరకు అన్ని సర్వీసులను ప్రాంతీయం చేస్తారు.

ఆంధ్ర ప్రాంతం అభ్యర్థులు ఎంతమంది అనేది, మొత్తం ప్రాంతీయ సర్వీసుల సంఖ్యకు తోడు సమైక్య కార్యాలయాలలో సర్వీసులలో మూడింట రెండొంతులు ప్రాంతీయ తెలంగాణా విషయంలో, ప్రాంతీయ సర్వీసులకు తోడు. ఆ ప్రాంతంలో సర్వీసులలో మూడింట ఒక వంతు ప్రాంతీయ ప్రాతిపదికపై నిర్ణయిస్తారు.

1968 సంవత్సరం అక్టోబరు 31 వ తేదీ నాటికి ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాలలో సర్వీసులలో పున్నవారందరిని, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు కేటాయిస్తారు. 1956 సంవత్సరం నవంబరు ఒకటవ తేదీ నుంచి సర్వీసులో చేరినవారి విషయంలో, నిర్దిష్టంగా నాన్ గెజిటెడ్ సర్వీసులలో చేస్తారు. తరువాత గెజిటెడ్ ఉద్యోగులుగా ప్రమోటు అయిన వ్యక్తుల విషయంలో, మొట్టమొదట ఉద్యోగంలో చేరిన ప్రాంతాన్ని బట్టి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు కేటాయిస్తారు.

నియమిత సంఖ్య కంటే ఎక్కువ మంది వుంటే అటువంటి వారికోసం ఆంధ్రలోగాని, తెలంగాణాలోగాని అదనపు సర్వీసులు ఏర్పాటు చేస్తారు.

సమైక్య కార్యాలయాలలో ఆంధ్ర తెలంగాణా ఉద్యోగులు 24 నిష్పత్తిలో ఉంటారు.

(శ్రీ) ఉదయశంకర్ అపూర్వ కళాసృష్టి

కలకత్తా డిసెంబర్ 27— నృత్య దర్శకుడు శ్రీ ఉదయ శంకర్ శంకర్ నృత్యశాలలో అగ్రగణ్యుడని కళాకారులని కనుగొన్నారు.

నాట్యకళ, సినిమా కళ మ్యాడక్ లను సమన్వయంలో మేళవించి ఈ మాత్ర కళాకారులని అమరులలోకి తీసుకొనడం జరిగింది.

సినిమా, రంగస్థల కళలను మిశ్రమంచేసి మాధ్యమాలద్వారా కలిగే ఈ విశేష కళానుభూతిని ఎత్తుగడలో కనిపించినాడు ఒక చెక్ కళాకారుడు. అయితే, ఆ తరువాత గొప్పగా శ్రీ ఉదయశంకర్ 'కలకత్తా బ్యాలే'ను రూపొందించారు.

స్విస్ రాయబారిని విడిచిపెడితే...

70 మందిని విడుదల చేస్తామని బ్రెజిల్ ప్రకటన

రియోడిజనీరో డిసెంబరు 27— స్విస్ రాయబారి గిసోనిని బందీలను విడిచి పెట్టినట్లయితే వారికి బదులుగా మొత్తం 70 మంది రాజకీయ ఖైదీలను విడిచిపెడానికి సిద్ధంగా ఉన్నామని బ్రెజిల్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

అయితే, లొంగక పోవడం చేయడానికి నిరాకరించిన 14 మంది పేర్లు వారి 14 కొత్త పేర్లను సూచించి వారిని విడుదల చేయవలసిన బాధ్యత బ్రెజిల్ ప్రభుత్వం కోరింది.

యు.పి. మంత్రివర్గం నుంచి ఎస్. ఎస్. పి. నిష్క్రమణ?

ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లుకు ప్రవేశపెట్టిన దృష్ట్యా పరిశీలిస్తున్నట్టు ఫెర్నాండెజ్ వెల్లడి

పూనా, డిసెంబర్ 27—

ఉత్తరప్రదేశ్‌లో ప్రివెంటివ్ డిటెన్షన్ విధించడానికి రాష్ట్ర ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టినందువల్ల ఎస్.పి.డి. మంత్రివర్గం నుంచి ఉపసంహరించుకొనడానికి సంయుక్త పోషలిస్టుపార్టీ తీవ్రంగా యోచిస్తున్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.

నిర్బంధ నిరోధక చర్యలను పరిచయించే విధాన అమోదించిన మంత్రివర్గంలో తమ పార్టీ తమ వారి వ్యక్తిగతమని, పుణేలోనే శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ అంటున్నారు. ప్రివెంటివ్ డిటెన్షన్ బిల్లును నే డిక్కడ సమీక్షించారు.

253 పట్టణాలకు సెంట్రల్ జోన్ ఆల్ అవుట్

హైదరాబాద్, డిసెంబర్ 27— ట్రాఫిక్ క్వార్టర్ పోలీసులో మూడవ రోజు నేడు సిటీలో మొత్తం 253 పట్టణాలకు ఆల్ అవుట్ అయింది.

బోనస్ పరామర్శ సమయం తరువాత 30 నిమిషాలకి అంటా అవుట్ అయ్యాడు.

మొదటి ఇన్నింగ్స్‌లో దక్షిణమండలం జట్టు 141 పరుగుల లీడ్‌లో ఉంది.

డి. ఎం. కె అసెంబ్లీ సభ్యులకు కాంగ్రెస్ విద్యార్థి వలంటీర్లకు తిరుచునాపల్లిలో ఘర్షణ జరిగినప్పుడు పోలీసులు లాఠీచార్జి చేశారు.

ఒరిస్సా మిశ్రమ ప్రభుత్వం పతనం కాబోతున్నదా?

స్వతంత్ర-జనకాంగ్రెస్ ఐక్యసంఘటన కొనసాగరాదని శ్రీ మహతాబ్ వాంఛ

భువనేశ్వర్, డిసెంబర్ 27—

ఒరిస్సాలో ప్రస్తుతం పాలక పక్షంగా వ్యవహరిస్తున్న స్వతంత్ర — జన కాంగ్రెసు ఐక్య సంఘటన నిర్మాతయైన శ్రీ హరేకృష్ణ మహతాబ్ ఐక్యసంఘటన బద్దలు కావాలని కోరుతున్నారు.

విద్యామంత్రి శ్రీ బలవంతరాయ్, ఉపముఖ్యమంత్రి శ్రీ నిత్యానంద మహాపాత్ర (వారిద్దరూ పార్టీ నాయకులు) సమావేశంలో సదరు ఉద్యమం జరిపిన అనంతరం శ్రీ మహతాబ్ తన కోర్కె వెలిబుచ్చారు.

ఆయన పై విధంగా పత్రికలవారితో మాట్లాడుతూ, ఐక్యసంఘటన పార్టీల మధ్య విభేదాలు తీవ్రమవుతుండడం దృష్ట్యా ఈ ఐక్యసంఘటన బద్దలుకావడం తప్పదని అన్నారు.

మీవేవండీ...
మీకు అవందం
ఇచ్చేవండీ!

ఎంతో మృదువైన, ఎంతో ఘరబ గూర్చే,
వర్జీనియా పొగాకుల మేలైన మిశ్రమం.

ఎస్క్వైర్
ఫిల్టరు సిగరెట్లు

ఎస్క్వైర్ త్రాగండి, విదేశ
ద్రవ్యం ఆదాచేయండి.
విదేశ ద్రవ్యపు టాదాయే
విదేశ ద్రవ్యపు టార్జన.

58 పై
10 రూ



గోల్డెన్ టొబాకో కం.
ప్రైవేట్ లి. బొంబాయి-56
భారతదేశమందు ఇట్టి
పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT (E)-5 TBL

1970 డిసెంబర్ 28 సోమవారం
శ్రీ పార్థివనామ సంవత్సర పుష్య మాస అమావాస్య
అమావాస్య: సా 4-13 మూల: సా 5-03
వర్జ్యం: సా 3-32 నుండి 5-03 వరకు
దుర్ముహూర్తం: రా 2-01 నుండి 2-50
1970 డిసెంబర్ 29 మంగళవారం
శ్రీ పార్థివనామసంవత్సర పుష్య శు॥ పాడ్యమి
పాడ్యమి: సా 1-58 పూర్వాషాఢ: సా 3-27
వర్జ్యం: రా 10-51 నుండి 12.20 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

సోమశిల ప్రాజెక్టు

శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు కోసం వలె నెల్లూరు జిల్లాలో సోమశిల ప్రాజెక్టు కోసం ప్రజలు చాలాకాలంగా ఆందోళన చేస్తున్నారు. అది ఏ స్థితిలో వున్నదో ఇదీ అదే స్థితిలో వున్నది దానికి కనీసం శంకుస్థాపన అయినా జరిగింది, దీనికి అది కూడా లేదు.

ఇటీవల నెల్లూరు జిల్లానుంచి వందలాది రైతులు "కిసాన్ స్పెషల్" రైలులో ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు. సోమశిల ప్రాజెక్టు నిర్మాణావశ్యకతను ప్రధానికి నచ్చచెప్పడం వారి ఉద్దేశం.

మార్గమధ్యంలో వారు హైదరాబాదులో ముఖ్యమంత్రిని కలుసుకున్నప్పుడు సోమశిల ముఖ్యమైన ప్రాజెక్టు అని, దాన్ని చతుర్థ ప్రణాళికలో చేర్చడం జరిగిందని ఆయన రైతులకు తెలియజేశారట. మూడు నెలలో శంకుస్థాపన చేయవలసిందిగా ప్రధానిని తాము కోరనున్నట్టు కూడా ఆయన వెలడించారట.

కాగా, నెల్లూరు జిల్లా ప్రతినిధులు నిన్న న్యూఢిల్లీలో ప్రధానిని కలుసుకున్నప్పుడు సోమశిల ప్రాజెక్టును చతుర్థ ప్రణాళికలో చేర్చాలని వారు కోరినట్టు, ఈ కోర్కెను ఆమె సానుభూతితో పరిశీలించగలమని తెలియజేసినట్టు తెలుస్తున్నది. ఇంతకూ ఈ ప్రాజెక్టును చతుర్థ ప్రణాళికలో చేర్చిందీ లేనిదీ తెలియడం లేదు.

నెల్లూరు జిల్లా ప్రతినిధులతో సమావేశాన్ని ప్రధాని తన సోషలిస్టు విధానాలను సమర్థించవలసిందిగా కోరడానికి వినియోగించుకున్నట్టు కూడా ఒక వార్త తెలుపుతున్నది. మధ్యంతరం ఎన్నికలు జరగనున్నవనే వదంతుల దృష్ట్యా ఆమె ఈ విధంగా ఆ సమావేశాన్ని తమ పార్టీ ప్రచారానికి వినియోగించుకుంటే ఆశ్చర్య పడవలసింది లేదుగాని, ఆందోళన మాత్రం కలుగుతుంది. సోషలిస్టు నినాదాలు చేసినంత మాత్రాన సోషలిస్టు విధానాలు అమలుకాబోవు. ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచడానికి జరిగే కార్యక్రమాలవల్ల మాత్రమే అవి అమలు కాగలవు సోషలిజం ఒక నినాదంగా, సిద్ధాంతంగా కాక, ప్రజల యథార్థ జీవనంలో ప్రతిఫలించాలి.

సోమశిల ప్రాజెక్టు కోసం ప్రజలు చాలకాలంగా ఆందోళన చేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో వర్షాధారంగా వ్యవసాయం సాగించే మెట్టప్రాంతాలు చాలా వున్నాయి. వీటికి నీటి వనరులను సమకూర్చడానికి పెన్నానదీ జలాలను వినియోగించుకోవలసిన అవసరం ఎంతైనా వున్నది. పెన్నానదిలో లభించే నీరు తక్కువ. అది అనిశ్చితమైన జలప్రవాహం కలిగిన నది. అయినా, దాన్ని కూడా పూర్తిగా వినియోగించుకొనడం ఇంతవరకు జరగలేదు. వినియోగించుకుంటున్న మేరకు కూడా సుస్థిరమైన ఆయకట్టు లేదు. ఇందువల్ల ఈ నదిపై సోమశిలవద్ద ప్రాజెక్టును నిర్మించడం, నీటిని నిల్వజేసి కాల్వలద్వారా పాత ఆయకట్టుకు నమ్మకంగా నీరు అందజేయడమేమి. కొత్తగా భూమిని సాగుకు తీసుకురావడమేమి అవసరం. మాగాణి భూమిగాని, మెట్టభూమిగాని మొత్తం అయిదు లక్షల ఎకరాలకుపైగానే ఈ ప్రాజెక్టువల్ల సమృద్ధిగా కాగల అవకాశం వున్నది.

ఈ ప్రాజెక్టుకు ఇరవై కోట్ల రూపాయల వరకు ఖర్చు కాగలదంటున్నారు. ఇది ఇప్పటి అంచనా. ఒకప్పుడు దీనికి తొమ్మిది కోట్ల రూపాయలు మాత్రమే అంచనా వేశారు. ఒక్కొక్క ఏడాది గడుస్తున్నకొద్దీ, ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యం మవుతున్నకొద్దీ వ్యయం అంచనాలు పెరిగిపోతున్నాయి. అంచనాలు పెరిగినకొద్దీ ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపట్టడం కష్టతరమైపోతున్నది.

ఇందువల్ల ఈ ప్రాజెక్టును మరి ఆలస్యం చేయకుండా చతుర్థ ప్రణాళికా కాలంలోనే ప్రారంభించడం, త్వరగా ముగించడం అవసరం. తరచుగా కరవు కాటకాలతో పీడితమవుతున్న ప్రాంతాలకు వ్యవసాయ జలాధారాలను కల్పించడాన్ని మించిన సోషలిజం మరిలేదన్న తుంగతిని ప్రత్యేకించి పేర్కొన నక్కరలేదు.

పొగాకు రైతులకు గిట్టుబాటు ధరలు

గుంటూరు సదస్సులో కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య సూచన

టారిఫ్ కమిషన్‌ను నియమించాలని సభలో తీర్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు, డిసెంబర్ 27—

పొగాకు విషయంలో రైతులకు లాభసాటి ధరను నిర్ణయించాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కె. రఘురామయ్య నేడు సూచించారు.

నేడు ఉదయం ఇక్కడ పొగాకు రైతుల సదస్సుకు శ్రీ రఘురామయ్య ప్రారంభోత్సవం చేస్తూ, ప్రకృతి పై ఎరిశ్యాంకు, మరొక వైపున మార్కెటు అడ్డు పోటులను పొగాకు రైతులు గుర్తెరి, ఎంతో కాలంగా నారంకు లోపోతున్నారని అన్నారు.

తన పార్లమెంటరీ నియోజకవర్గంలోని దాదాపు నూటికి 60 మంది వర్జీనియా పొగాకు ఉత్పత్తి అవుతున్నదని, అందువేత రైతుల సారవంతాదికాల నిమిత్తి పొగాకు బోరు దోహదకరమని తాము కేంద్రంలో అహర్నిశలు, ఇతర మంత్రులకు నచ్చచెబుతున్నామని, ఈ పోర్టు స్థాపనకు తమ శేషరాజకీయ శక్తిని వినియోగించగలమని అన్నారు.

గుంటూరు జిల్లా పర్యటనకు రావడానికి ముందే తాము కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్, విదేశ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ ఎన్. ఎన్. మిశ్రాలతో పొగాకు బోర్డు గురించి చర్చించామని, కనీసం వర్జీనియా పొగాకు బోర్డు స్థాపనైనా తప్పక గైకొనాలని కోరామని అన్నారు.

పొగాకు బోర్డు ప్రయోజనాలను గురించి శ్రీ రఘురామయ్య వివరిస్తూ, ఉత్పత్తి, కొనుగోలు కూడా క్రమబద్ధం చేయడానికి, రైతులకు ఆర్థిక సహాయంతో పాటు మంచి గానే ధరలను గురించి తెలియజేయడానికి దోహదకరమని అన్నారు.

పొగాకు బోర్డు స్థాపన విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో కూడా సంప్రతించవలసివుంటుందని ఆయన అన్నారు.

కానవనర్యుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య అధ్యక్షత వహిస్తూ, పొగాకు రైతులకు ఎకరాకు కనీసం 100 రూపాయల వంతున నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. దానివలన తొమ్మిది కోట్లు వ్యయం కావచ్చునని, అయితే పొగాకువల్ల సాధిస్తా దాదాపు 300 కోట్ల ఆదాయంతోపాటు 40 కోట్ల విదేశీ మారక ద్రవ్యం కూడా లభిస్తున్నదని అన్నారు.

తీర్మానాలు

భారత ప్రభుత్వం విధించిన పొగాకు ఎగుమతి కనీస ధరలు పొగాకు రైతాంగానికి ఎంతమాత్రం ఉపయోగకరంగా లేవు ఈ ధరల విధానం గ్రామీణ రైతాంగానికి ఏ మాత్రం ఆర్థిక పొందుగాన్ని అందించలేకపోతోంది.

కనుక, ఈ సదస్సు రబ్బరులాంటి బాడీస్ పంటలకు అన్నట్లుగా పొగాకు ఉత్పత్తిదారుల వ్యయాన్ని, పెరిగిన ఖర్చులను దృష్టిలో ఉంచుకొని "టారిఫ్ కమిషన్"ను ఈ కనీస ధరలు నిర్ణయించేటట్టు చూడవలసిందిగా ఈ సమ్మేళనం తీర్మానించింది.

టారిఫ్ కమిషన్ వారి ఉత్పత్తిదారుని వర్గం, అన్ని రకాల పొగాకు గ్రేడులకు సరైన ధరలను నిర్ణయించాలని కూడా ఈ సదస్సు తీర్మానించింది.

రివిన్సి మార్కెటింగ్ సర్కిల్ పెద్దాయి వారి పరిశీలనానంతరం పొగాకుకు పొగాకు ఉత్పత్తులకుగాను "టురాకో కార్పొరేషన్"ను నియమించవలసిందిగా ప్రభుత్వానికి సలహా ఇవ్వవలసింది.

తమక ప్రభుత్వం ఈ మూడవను పరిశీలనలోకి తీసుకొని "టురాకో కార్పొరేషన్"ను ప్రత్యేక ప్రతినిధిగా నియమించి, రాష్ట్ర దేశంలో ప్రధాన పొగాకు ఉత్పత్తి స్థానమైన గుంటూరులోనే దాని కేంద్ర కార్యాలయం ఏర్పాటుచేయాలని ఈ సదస్సు తీర్మానించింది.

ప్రభుత్వ రంగంలో గుంటూరులో ఒక సిగరెట్ ఫ్యాక్టరీని త్వరలో నిర్మించాలని, తద్వారా అంతర్జాతీయ రైతాంగానికి, గ్రామీణ పేద ప్రజానీకానికి పెద్ద ఆర్థిక వనరులు చేకూరుతాయని ప్రభుత్వ దృష్టికి తెస్తూ, ఇందుకోసం ప్రభుత్వం సాధ్యమైన సంతత్వరలో అనుకూల నిర్ణయం చేయాలని ఈ సదస్సు తీర్మానించింది.

ఈ సంవత్సరం పొగాకు రైతులు వాటు సమయంలో ఎదుర్కొన్న విపరీత క్లిష్ట పరిస్థితులను, వారుకోసం రైతాంగంపక్క ఇక్కట్లనూ, దీనిని అధిక వ్యయాన్ని దృష్టిలో వుంచుకొని, అనుకూలం వాతావరణం కారణంగా, తడువరి పొందుతున్న నివిధ ఇబ్బందులను కేంద్ర ప్రభుత్వం గమనించింది. ఈ సంవత్సరం పొగాకు రైతులకు ఎకరానికి 500 రూపాయలు నష్టపరిహారం ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఈ రైతుల సదస్సు అర్థిస్తుంది ప్రతి సంవత్సరం పొగాకు ద్వారా 35 కోట్ల విదేశీమారక ఆదాయానికికారకులై దాదాపు 200 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తున్న ఈ పొగాకు రైతులకు ఈమాత్రం ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందజేయడం కేంద్రప్రభుత్వ కనీస కార్యంగా ఈ సదస్సు తీర్మానించింది.

స్వాగతోపన్యాసం

గుంటూరు, డిసెంబర్ 28— పొగాకు ఉత్పత్తిదారుల సదస్సు కన్వీనరు శ్రీ దదుపూరి వీరయ్య స్వాగతోపన్యాసంలో ఈ కింది విధంగా పేర్కొన్నారు.

పొగాకు ఉత్పత్తి, విక్రయంలో గత పదిహేను, ఇరవై సంవత్సరాలుగా ప్రతి రెండు మూడు సంవత్సరాల కొకమారు ఉత్పత్తిదారులు, వ్యాపారులు కూడా అతి తీవ్రమైనసంక్షోభాన్ని ఎదుర్కొనవలసివచ్చింది. కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్యగారు రంగంలో ప్రవేశించి, తాము మొదు విలచి, వాస్తవస్థితిని గుర్తించి, సమావేశాలు, జరిపించి రాయితీ రాబట్టడం, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు కనిపించి ఎన్నదేశపుడు అవాడు ఎదుర్కొన్న సమస్యలు తర్కించి, పరిష్కారాలను సూచించి రైతాంగానికి, చిన్న వ్యాపారస్తులకు ఊరటనం కలుగజేయడం పరిపాటయింది.

ఇంతచేసినా, పొగాకు వ్యాపారంలో ఎల్ 6 రైతెన్సు కట్టి వ్యాపారంజేసిన దాదాపు 100 మంది 800 మంది వరకు బోర్డు ప్రక్రియ దుకాణాలు మూసివేసి, తలకు మించిన నష్టాలతో పొగాకు వ్యాపారం మంది తప్పుకొనవలసి వచ్చింది.

వ్యాపారంమంది విరమించినదారివలనంది రైతులకు 20 కోట్లయినా రావలసి వుండుందని కొందరు నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు ఇంకా నిలదొక్కుకుని వున్న 160-170 మందిలోనైనా ఇరవై మన్నుమంది మాత్రమే స్థిమితంగా, పొదుపుగా వున్నారు. మిగిలినవారంతా దాదాపు అప్పులమీద కొట్టుమిట్టాడుతున్నారని విషయం మన కళ్ళకు కట్టినట్టు కనుపిస్తూనే వున్నది.

"పొగాకు ఉత్పత్తి, విక్రయాలలో ఇటు రైతాంగం, అటు వ్యాపారస్తులు తిరిగి తలెత్తలేనంతగా సంక్షోభంలో పడిపోయారు. కొంతకాలం మేలకరం, మారిన తీరులు పాత్ర మూడునుంచి అయిదు సంవత్సరాల అంతవరకు ఇండియామంది కొనుగోలు చేస్తున్న యూనిట్ మార్కెట్లు మాయమైపడంతో ఇప్పుడు తెప్పలుగా పేడుకపోయింది నిల్వ. మధ్యరకం వ్యాపారస్తులేకాక, పెద్ద వ్యాపారస్తులు కూడా ఆర్థికంగా నష్టపోయి వంకోలాన్ని గురైనారు. ఇక రైతాంగం పూచ వుస్తే కాదువలేటి ఇప్పు వారిపు భూమిబుట్ట అంకట్టుపెట్టి. పెద్ద వడ్డీలతో అప్పులేసి వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు పొగాకు అమ్ముకుపోవండువ, డబ్బు చేతికందక దిక్కుతోచక వని దైన్య స్థితిలో కొట్టుమిట్టాడుతున్నది.

1954లో ఇట్టి సంక్షోభం రాగా ఢిల్లీ వెళ్ళి అప్పట్లో వాణిజ్యమంత్రిగా వున్న శ్రీ టి.టి. కృష్ణమాచారికి పొగాకు రైతాంగం కష్ట నష్టాలు, బాధలు, గతులు వివరించి, ఆయనను చొప్పించి ఆంధ్రరాష్ట్ర పొగాకు దాడుల మహాసభను ప్రారంభించి చేశాడు.

పొగాకు రైతాంగానికి తమ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం కారణంగా ఎదురయ్యే బాధలతోపాటు, వారికి అన్ని విధాలా దిగ్బంధనంలో పెట్టి దొంగలుగా, దగాకోరులుగా తయారు చేస్తూ, అనేకరకాలుగా ఇక్కట్లకు, ఇబ్బందులకు గురిచేస్తున్నవి. ఈ విషయం కేంద్ర రెవెన్యూ ఆర్థిక మంత్రిని, మంత్రిత్వ శాఖలను సంప్రతించి, అందుకు సంబంధించిన సమస్యల పరిష్కారానికై ఎప్పుటికి ఎప్పుడు కమిటీ వారు దానికి శ్రీ రఘురామయ్యగారు అధ్యక్షులుగా నియమించబడినారు. వీళ్ళమంతా పది దినాలు లేకుండా వర్తకులను పిలిచి. వేలాది రైతులు కష్టాలు విని, రైతాంగానికి ఎప్పటికప్పుడు దిగ్భ్రాంతిపుంది కొంత వెసులుబాటు కలిగించారు.

'1964లో పత్రికవన్నులో జరిగిన పొగాకు ఉత్పత్తిదారుల మహాసభలోను ఆ తతంగాలు గుంటూరులో జరిగిన మహాసభలోను, పొగాకుకు రైతు స్థాయిలో గిట్టుబాటు ధరలు నిర్ణయించవలసిన అవసరాన్ని స్పష్టంచేశాడు. పొగాకుకు కనీస గిట్టుబాటు ధరలు నిర్ణయించి, అమలుజరపవలసినంతగా ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లేదని కాను కృషి పొగించుకోవలసి హామీ ఇచ్చి వున్నారు. ఆ హామీని నిలబెట్టుకోవలసిందిగా ఈ సదస్సు ముఖంగా కోరదామా.

గత పదేండ్లలో మన పొగాకు, విదేశాలలో మార్కెట్లు తగ్గ పరిణమించాయి. మన నుంచి పొగాకు పరిమిగా కొనుగోలుచేసే దేశాలు తమ తమ అవసరాలకు అనుగుణంగానే సందర్భ ప్రారంభించాయి. దానితో ధరలు పడిపోయాయి. రైతుల కష్టాలు పెరిగాయి మూడు వాటాగు సంవత్సరాలుగా తిరిగి సంక్షోభం తలెత్తింది ఇందుకు శాశ్వత పరిష్కార మార్గాలు కనుగొని రైతాంగాన్ని రక్షించవలసిన ప్రత్యేక పరిస్థితి నేడు కలిగింది. లోగడ మనకు అనుకూలంగా అనుకొంటూ వున్నట్టుగానే నేడు కూడా అనుకోవాలని ప్రార్థిస్తూ, నేడు మనం ఎదుర్కొన్న జటిల సమస్యల పరిష్కారానికి అనువరించదగు విధానాలను శ్రీరఘురామయ్యగారి దృష్టికి తెచ్చుతూనే ఈ సదస్సు ఆమోదించుకొన్నాము.

ఆపాన్ పరుగుల్ర ప్రాంతంలో చేపలు పడేందుకు వెళ్ళిన ఒక బోటును అపహరించడానికి ఉత్తర కొరియా చేసిన ప్రయత్నాన్ని దక్షిణ కొరియా నౌకలు ప్రతిఘటించాయని వార్త.

"రాష్ట్రపతిపై వత్తిడి తెస్తున్నారు"

డాక్టర్ రామసుబగ్‌సింగ్‌పై కొత్త కాంగ్రెస్ నాయకుల విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 27— రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరిపైన తత్తికెత్తున్నారని డాక్టర్ రామసుబగ్‌సింగ్‌ను ఇతర ప్రతిపక్ష నాయకులు కొత్త కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ, పార్లమెంటు సభ్యుడు శ్రీ నీలాంమోహన్‌పరి విమర్శించారు.

వీ రిద్దరును నేడు రెండు వేర్వేరు ప్రకటనలు విడుదల, డాక్టర్ సింగ్. ఎన్.డి రంగాలలోగల శ్రీమతి గాంధీ రాజీనామాపై తిరిగి ఎన్నికలను నిలబడాలని సలహా చేశారని, ఇప్పుడు ఎందుకు ఎన్నికలను వ్యతిరేకిస్తున్నారని ప్రశ్నించారు.

లోకసభ రద్దు సమస్య

ప్రధాని సలహాను రాష్ట్రపతి త్రోసిపుచ్చవచ్చునా?

రాజ్యాంగ నిపుణుల భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ డిసెంబర్ 27—

లోకసభను రద్దుచేయాలని ప్రధాన మంత్రి యిచ్చే సలహాను రాష్ట్రపతి త్రోసిపుచ్చవచ్చునా? ఈ సమస్యపై రాజ్యాంగ కొత్త నిపుణులు భిన్న అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు.

ఎటి పరిస్థితులలోను రాష్ట్రపతి ప్రధాని సలహాను పాటించవలసి వుంటుందని కొందరు నిపుణులు చెబుతుండగా, కొన్ని పరిస్థితులలో ప్రధానిసలహాను రాష్ట్రపతిపాటించవక్కరలేదని మరి కొందరు చెబుతున్నారు.

రాజ్యాంగంలోని 85 వ అధికరణ (2 వ క్లాజు) లోకసభను రద్దుచేసే అధికారాన్ని రాష్ట్రపతికి సంక్రమింపజేసింది.

రాజ్యాంగ వ్యవహారాలపై ప్రసిద్ధ భాష్యకారుడైన ప్రొఫెసర్ దురాపాసను, పాలనాంగా రాష్ట్రపతి మంత్రిమండలం సలహా మేరకు పరిధి నడుచుకొనవలసివున్నా. అలాంటి సలహాప్రకారం నడవడం సాధ్యకాదని చెబుతున్నారు. ఈ విషయాలు, ప్రధాని విదేశ పర్యటనలు, పార్లమెంటు సభ్యుల సంతకాలు చేసిన పని అయిన అభిప్రాయపడుతున్నారు.

ఏమైనా రాష్ట్రపతి రాజ్యాంగ అధినేతగా నిష్పక్షపాతంగా వుండవలసి వుంటుందని, ఏ ఒక్క ప్రత్యేకపక్ష ప్రయోజనాన్ని తాను ఇతరులకూడని గుర్తుంచుకోవాలని అభిప్రాయ పడ్డారు. మరొకమాటలో చెప్పాలంటే, లోకసభ రద్దుచేయాలనుకునే ప్రధాన మంత్రి, రద్దుచేసే అధికారాన్ని "పార్టీ ప్రయోజనాలకు దుర్వినియోగం" చేయకూడదన్న సంగతిని గుర్తుంచుకోవాలని శ్రీ దురాపాస్ చెబుతున్నారు.

పార్టీ మెజారిటీ రద్దుచేయాలన్న సలహా ఉత్పన్నం అయ్యేది కొత్త సమస్యలు అలెత్తినప్పుడు ఎన్నికైన ప్రజా ప్రతినిధుల నుంచి కొత్త మాండేట్ అవసరమైనప్పుడు (ప్రజల మంచి (మీడ్రు) పరిస్థితి మారినప్పుడు అని ప్రొఫెసర్ దాస్ చెబుతున్నారు.

పార్లమెంటును రద్దుచేయాలన్న సలహా ఉత్పన్నం అయ్యేది కొత్త సమస్యలు అలెత్తినప్పుడు ఎన్నికైన ప్రజా ప్రతినిధుల నుంచి కొత్త మాండేట్ అవసరమైనప్పుడు (ప్రజల మంచి (మీడ్రు) పరిస్థితి మారినప్పుడు అని ప్రొఫెసర్ దాస్ చెబుతున్నారు.

రాజ్యాంగంలోని 85 వ అధికరణ (2 వ క్లాజు) లోకసభను రద్దుచేసే అధికారాన్ని రాష్ట్రపతికి సంక్రమింపజేసింది.

రాజ్యాంగ వ్యవహారాలపై ప్రసిద్ధ భాష్యకారుడైన ప్రొఫెసర్ దురాపాసను, పాలనాంగా రాష్ట్రపతి మంత్రిమండలం సలహా మేరకు పరిధి నడుచుకొనవలసివున్నా. అలాంటి సలహాప్రకారం నడవడం సాధ్యకాదని చెబుతున్నారు. ఈ విషయాలు, ప్రధాని విదేశ పర్యటనలు, పార్లమెంటు సభ్యుల సంతకాలు చేసిన పని అయిన అభిప్రాయపడుతున్నారు.

ఏమైనా రాష్ట్రపతి రాజ్యాంగ అధినేతగా నిష్పక్షపాతంగా వుండవలసి వుంటుందని, ఏ ఒక్క ప్రత్యేకపక్ష ప్రయోజనాన్ని తాను ఇతరులకూడని గుర్తుంచుకోవాలని అభిప్రాయ పడ్డారు. మరొకమాటలో చెప్పాలంటే, లోకసభ రద్దుచేయాలనుకునే ప్రధాన మంత్రి, రద్దుచేసే అధికారాన్ని "పార్టీ ప్రయోజనాలకు దుర్వినియోగం" చేయకూడదన్న సంగతిని గుర్తుంచుకోవాలని శ్రీ దురాపాస్ చెబుతున్నారు.

పార్టీ మెజారిటీ

ప్రజాస్వామ్య పార్టీతో సంఘం సర్దుబాట్లు

వ్యక్తిత్వంతో ఎన్నికలలో సీట్ల విషయమై చర్చలు జరపగలమని శ్రీ బాజ్‌పాయ్ వెల్లడి

పూనా, డిసెంబర్ 27—

జనసంఘం తన కార్యక్రమంతోనే మధ్యంతరపు ఎన్నికలలో పోటీచేస్తుందని, అయితే సీట్లలో ఎన్నికల సర్దుబాట్ల విషయమై ప్రజాస్వామ్య జాతీయవాద పార్టీలతో సంప్రతింపులకు సిద్ధంకాగలదని పార్టీ అధ్యక్షుడు శ్రీ బాజ్‌పాయ్ నేడిక్కడ ప్రకటించారు.

మధ్యంతరం ఎన్నికలు

బీహార్ కొత్త కాంగ్రెసు

పి. సి. సి. సన్నాహాలు

పాట్నా, డిసెంబర్ 26—

లోకసభకు మధ్యంతరం ఎన్నికలు జరిగితే పార్టీ వ్యూహాన్ని గురించి చర్చించడానికి బీహార్ ప్రదేశ్ కొత్త కాంగ్రెసు పర్యాంగ కమిటీ జనవరి అయిదవ తేదీన సమావేశమౌతుంది.

ఈ సమావేశానికి హాజరు కావలసిందిగా జిల్లా కాంగ్రెసు కమిటీల అధ్యక్షులందరినీ ఆహ్వానించడం జరిగింది.

బీహారుకు చెందిన కొంతమంది కేంద్ర మంత్రులు కూడా ఈ సమావేశానికి హాజరు కావచ్చు ఎన్నికలలో కమ్యూనిస్టు, సి. ఎస్. పి. తప్పండి పార్టీలతో కలసి పోటీ చేయాలని గిరిజాశంకర్ సమావేశమైన కొంతమంది నాయకులు అభిప్రాయపడ్డారు.

ప్రధానితో యు.పి.

నాయకుల చర్చలు

మధ్యంతరం ఎన్నికలు జరిగితే పాలక కాంగ్రెసు నాయకులు వెడు ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో చర్చలు జరిపారు.

ఈ సమావేశానికి హాజరైన వారిలో యుపి. సి. సి. అధ్యక్షుడు శ్రీకమలాపతి త్రిపాఠి, శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, ఎం. ఐ. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సహగుణ ప్రభృతులు హాజరైనారు.

బి. కె. డి. పై ఆశ

లోకసభకు మధ్యంతరం ఎన్నికలు జరిగితే [illegible] పార్టీయే "పెద్ద ఎత్తున" పోటీ చేయాలనీ ఆప్నా వైస్కింగ్ శ్రీ చరణ్‌సింగ్ వెల్లడించేశారు.

మీరు లోకసభకు పోటీ చేస్తారా అని ప్రశ్నించగా ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని అన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో 80 లోకసభ స్థానాలకు పోటీ చేయాలంటే శ్రీ చరణ్‌సింగ్ నిదులు చెప్పారు.

ఉత్తరప్రదేశ్‌గాక దేశంలో మిగతా రాష్ట్రాలలో సూచి స్థానాలకు పోటీచేస్తుందని అయన అన్నారు. ఆంధ్రప్రదేశ్, కాశ్మీర్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్ రాష్ట్రాలలో తమ పార్టీ తప్పకుండా పుంజుకుంటుందని శ్రీ చరణ్‌సింగ్ పెల్లడించారు.

సంప్రతింపులకు సిద్ధం కావలసిందే ఇతర పార్టీలతో జనసంఘం చేయవలసిన పొత్తు పెటుకొంటుందనిగాని, తన సిద్ధాంతాల విషయంలో రాజీ పడుతుందనిగాని అర్థంకాదని శ్రీ బాజ్‌పాయ్ స్పష్టంచేశారు.

ప్రజాస్వామ్యం, జాతీయ తత్వాలను పరిరక్షించే పార్టీలను సంఘటితపరచి నూతన ప్రజాస్వామ్య శక్తిని రూపొందించడం, అయితే ఆ పార్టీల వ్యక్తిత్వాలను కాపాడడం ఈ పద్ధతులు చేపట్టవలసిన లక్ష్యమని అయన అన్నారు.

వ్యవధి తక్కువగా వున్నందువల్ల సర్దుబాట్ల విషయంలో ప్రజాస్వామ్య పార్టీలన్నీ ఒక అంగీకారానికి వచ్చేవిధంగా తక్షణమే సమాలోచనలు ప్రారంభించాలని అయన భావించారు.

ప్రతిపక్ష కాంగ్రెసుతో సీట్ల సర్దుబాటు విషయమై జనసంఘానికి కొంత చిక్కు ఎర్పడినదని శ్రీ బాజ్‌పాయ్ అన్నారు.

అయితే తమసర్దుబాట్లు జరగాలంటూ ప్రతిపక్ష కాంగ్రెసు పార్టీయే స్వయంగా ప్రతిపాదించింది కనుక ఈ చిక్కు పూర్తిగా పరిష్కారం కాగలదని, తమ పార్టీ మాత్రం ఆ విధానానికి వ్యతిరేకించిందని జనసంఘం అధ్యక్షుడు వివరించారు.

సంయుక్త సోషలిస్టుపార్టీ కమ్యూనిస్టులకు అనుకూలమైనదని తమ పార్టీలో కొందరు భావిస్తున్నట్లు కాదు భావించడం లేదని శ్రీ బాజ్‌పాయ్ పేర్కొన్నారు.

ఎస్.ఎస్.పి. కూడా తన కార్యక్రమాలను ప్రకటించిందని, అటువంటి ఎస్.ఎస్.పి. కూడా ప్రజాస్వామ్య పార్టీ అని విదితం అవుతున్నదని అయన అన్నారు.

మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు వివాదం గురించి మాట్లాడుతూ తమ అభిప్రాయాలను స్పష్టంగా వ్యక్తం చేయడానికి సంబంధిత రాష్ట్ర శాసనాలకు అనుమతి ఇవ్వకపోతే, అయితే హింసమార్గాని రెండురాష్ట్రాల ప్రజల మధ్య వైషమ్యాలకు గాని దారితీసే ఆందోళనలో [illegible] జరిపినట్లు శ్రీ బాజ్‌పాయ్ వెల్లడి చేశారు.

మాజీ రాజాలకు విజ్ఞప్తి

ప్రివిపర్సుల రద్దులో సుప్రీంకోర్టు మాజీ రాజాలకు అనుకూలంగా తీర్పు ఇచ్చినందువల్ల ప్రత్యేక హక్కులను, ప్రివిపర్సులను స్వచ్ఛందంగా వదలుకోవడానికి మాజీసంస్థానాధీశులు ముందుకు రావాలని అయన బహిరంగ సభలో విజ్ఞప్తిచేశారు.

హనుమాన్ జంక్షన్, డిసెంబరు 27—

ఏలూరు తాలూకా పెదపాడులో యువజన సంఘాలకు బహుమతులు ఇచ్చేందుకు ఏర్పరచిన పోటీలను వచ్చే నెల 14 వ తేదీన ఏర్పాటు చేశారు.

పోటీలను కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలకు పరిమితం చేశారు.

పెదపాడుకు చెందిన శ్రీ మానం గంగ రాజు ద్వారా వివరాలను పొందవచ్చు.

పోటీలలో పాల్గొనేవారికి లోకసభ సభ్యుడు తమ సొంతం ఖర్చులు ఉంటాయి.

"కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీలో శ్రీ బక్షి చేరాలి"

నేషనల్ కాన్ఫరెన్స్ ఆదేశం

శ్రీనగర్, డిసెంబర్ 27 — ప్రధాని ఇందిరా గాంధి నాయకత్వాన వున్న కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో చేరవలసిందిగా పార్లమెంటు సభ్యుడు, నేషనల్ కాన్ఫరెన్సు నాయకుడు శ్రీ బక్షీ గులామ్ మహ్మద్‌ను నేషనల్ కాన్ఫరెన్స్ ఆదేశించింది.

శ్రీ జగజీవన్‌రామ్ నాయకత్వాన వున్న కాంగ్రెస్‌కు పూర్తి సహకారం అందించే దృష్ట్యా పార్టీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు నేషనల్ కాన్ఫరెన్సు చైర్మన్ శ్రీ సదాన్ నే డొక ప్రకటనలో తెలిపారు.

'భారతీయ ఇంజనీర్లు సాంకేతిక నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలి'

హైదరాబాద్ సభలో డాక్టర్ రాయ్ సూచన

హైదరాబాద్, డిసెంబర్ 27 — విదేశ మారక ద్రవ్యాన్ని మిగుల్చుకోవడానికి వీలుగా, సాంకేతిక నైపుణ్యాన్ని, పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కెమికల్ ఇంజనీర్ల భారతీయ సంస్థ అధ్యక్షులు డాక్టరు టి. కె. రాయ్ పక్కాణించారు.

వర్తమాన దేశాలు, సాంకేతిక విజ్ఞానాలను విదేశాలనుంచి తెచ్చుకొనే విషయంలో జాగ్రత్తగా వుండాలని, సంస్థ 28 వ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ అయన అన్నారు.

పారిశ్రామిక ఎదుగుదలతో పాటు మౌలిక విషయాలను గూర్చి కూడా పరిశోధన జరగాలని. విదేశీ మారక ద్రవ్యం విధులను దృష్టిలో వుంచుకొని, విదేశాలనుంచి అదనపు సాంకేతిక యంత్ర సామగ్రిని ఎగుమతి చేసుకోవాలని అయన సూచించారు.

దేశంలో వివిధ పరిశోధన సంస్థలు కలిపి పెట్టిన 500 విషయాలలో, లేదు పరిశ్రమల పోర్టుదారు 200మ మాత్రమే వినియోగించుకున్నారని అయన విచారం వెల్లడించారు.

ముస్లిం వర్గాలకు సౌకర్యాలు: ప్రభుత్వ వైఫల్యం

దక్షిణ భారత ముస్లిం విద్యాసంస్థ వ్యవస్థాపకుడు శ్రీ బషీర్ అహ్మద్ విమర్శ

ఫెరూక్ (కోజికోడ్), డిసెంబర్ 27 — అల్ప సంఖ్యాకవర్గమైన ముస్లింల ఆర్థిక, విద్యాభివృద్ధిని సాధించడంలో ప్రభుత్వం విఫలం చెందినదని దక్షిణ భారత ముస్లిం విద్యా సంస్థ వ్యవస్థాపకులు శ్రీ బషీర్ అహ్మద్ విమర్శించారు.

14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఉచిత విద్యా సౌకర్యం కల్పించాలని రాజ్యాంగంలోని 45 వ ఆర్టికల్ పూర్తిస్తున్నదని, అయితే ఈ విషయంలో ప్రభుత్వం సరైన కృషి చేయలేదని అయన అన్నారు.

అఖిల భారత ముస్లిం విద్యా సదస్సుకు అధ్యక్షత వహిస్తూ ప్రస్తుత ఎర్పాటులలో ముస్లిం సమాజం యొక్క పిల్లల చదువు భాధ్యత నిర్వర్తించవలసి వున్నదని అయన అన్నారు.

"ఇందిర అధికారాన్ని తుదముట్టించండి"

పూనాలో ఎస్.ఎస్.పి. మహాసభకు అధ్యక్షత వహిస్తూ చైర్మన్ శ్రీ కర్పూరీఠాకూర్ ఉద్బోధ

పూనా, డిసెంబర్ 27—

మధ్యంతరం ఎన్నికలు జరిగేపక్షంలో, ఎన్నికలలో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ఆమె పార్టీ రాజకీయాధికారాన్ని తుదముట్టించేందుకు పార్టీ కార్యకర్తలంతా సిద్ధంగా వుండాలని సంయుక్త సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ నే డిక్కడ పార్టీ అయిదవ వార్షిక మహాసభలో మాట్లాడుతూ ఉద్బోధించారు.

శ్రీ ఠాకూర్ అధ్యక్షోపన్యాసమిస్తూ శ్రీమతి ఇందిరా గాంధి మైనారిటీ ప్రభుత్వానికి లోకసభను రద్దుచేయమని సిఫారసుచేసే నైతిక హక్కు లేకపోయినా, మధ్యంతరం ఎన్నికలకే ఆమె సిద్ధపడుతున్నదని స్పష్టమవుతున్నదని అన్నారు.

మధ్యంతరం ఎన్నికలు జరిగితే కొత్త కాంగ్రెసును దావుదెబ్బ తీయడానికి పార్టీ కార్యకర్తలంతా సంసిద్ధులు కావాలని శ్రీ ఠాకూర్ కోరారు.

"ఇందిర కాంగ్రెస్ పోషణం తేలేదని, ఎస్.ఎస్.పి. ఒక్కటే నిజమైన పోషణిస్టు పార్టీ అని గుర్తించాలని శ్రీ ఠాకూర్ ప్రజా పోషణిస్టు పార్టీకి విజ్ఞప్తిచేశారు.

ఉభయ పార్టీలకు ఒకే పోషణిస్టు పునాది వుందని, రాజకీయ పరిణామాలలో స్వల్పమైన విభేదాలు మరచిపోయి, అలస్యంలేకుండా ఎస్.ఎస్.పి.లో పి.ఎస్.పి. విలీనం కావాలని శ్రీ ఠాకూర్ విజ్ఞప్తిచేశారు.

ఈ ఏడాది ఆరంభంలో ఢిల్లీలో రెండు పార్టీల మధ్య విలీకరణ సమస్యపై జరిగిన సమావేశాలు విఫలమైనవి. అందువల్ల ఎస్.ఎస్.పి. పెంచవలసి విలీనకోసం ప్రయత్నించగా, పి.ఎస్.పి. మాత్రం "సహకారం" గురించి ప్రస్తావిస్తూవచ్చినదని అయన అన్నారు.

వాల్వుల తయారీకి కొత్తగా లైసెన్సులు

ఇవ్వాలని కేంద్ర పారిశ్రామిక శాఖ సంకల్పం

న్యూఢిల్లీ, డిసెంబరు 26— వాల్వుల తయారీకి ఉత్పాదనా పారిశ్రామిక పద్ధతులకు లైసెన్సులు ఇవ్వాలని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి దేశీయ వాణిజ్యశాఖ సంకల్పించింది.

వాల్వుల గిరాకీకి, లభ్యతకు మధ్య వ్యత్యాసాన్ని తగ్గించడానికి కొత్త లైసెన్సులను జారీ చేయడానికి నిర్ణయించినట్లు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

దేహంలో పొటాసియం ప్రమాణాన్ని కనుగొనే పరికరం

భారతీయ నిపుణులు రూపొందించారట

న్యూఢిల్లీ, డిసెంబర్ 26— మనిషిలో శరీరంలో పొటాసియం ఎంత వున్నదో కనుగొనడానికి సులభమైన, అతివేగమైన పరికరాన్ని ట్రాంబేలోని భాభా అణు పరిశోధన కేంద్రం హెల్త్‌ఫిజిక్స్ విభాగం రూపొందించినట్లు ఆ సంస్థ ప్రధాని రాసిన "న్యూక్లియర్‌ఎనర్జీ" పత్రిక పేర్కొన్నది.

ఈ పరికరంతో కొంచాలలోని కె. జి. ఎమ్. ఆసుపత్రి వైద్యాధికారి చికిత్స విభాగం వారు పిల్లలలో మాంసకృత్తులు, కెలోరీ చికిత్స జరిపే ముందు, తరువాత దేహంలో పొటాసియం ప్రమాణాలను నిర్ణయించడానికి ప్రయోగాత్మకంగా కనుగొంటున్నారట.

సైనికాధికారికి ప్రమోషన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 26 . డివ్యూటీ సెన్సర్స్ అఫీసర్‌గా పని చేస్తున్న మేజర్ జనరల్ ఇ. జి. షెటహెర్‌కు సెన్సర్స్ అఫీసరుగా ప్రమోషన్ లభించింది.

"బీహార్ ఎస్.వి.డి.లో ఎట్టి విభేదాలు లేవు"

ముఖ్యమంత్రి శ్రీ ఠాకూర్ ప్రకటన

పాట్నా, డిసెంబర్ 26— బీహార్ సంయుక్త విధాయక్ దళ్ పార్టీలమధ్య ఏర్పడిన అగాధం తగ్గినట్లు వచ్చిన వార్తలను బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ నేడు ఖండించారు.

పూనా బయలుదేరడానికిముందు పాట్నా విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికి స్థిరత్వం విర్ణయాలన్నీ ఏకగ్రీవంగా జరిగినట్లవని అయన అన్నారు.

వ్యవసాయ సంస్కరణలకు అధిక ప్రాధాన్యమివ్వాలని ఎస్. వి. డి. ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ ఠాకూర్ చెప్పారు.

లోకసభకు మధ్యంతరం ఎన్నికలు జరిగితే మీ పార్టీ విధానం ఏమిటని ప్రశ్నించగా పామరస్థానికి అవకాశంగల పార్టీలతో స్థానికంగా ఎన్నికల పద్దుబాట్లు చేసుకోవాలనే విధానం అని అయన అన్నారు. అయితే ఏ పార్టీలతో అటి పద్దుబాట్లు చేసుకొనేది చెప్పడానికి అయన నిరాకరించారు.

జనవరి మొదటివారంలో మంత్రివర్గం విస్తరణ

మంత్రివర్గం విస్తరణ, శాఖల పంపిణీ వచ్చేనెల మొదటి వారంలో పూర్తికాగలదని శ్రీ ఠాకూర్ ఢిల్లీలో చెప్పారు.

పాట్నాలోని పూనా వెడుతూ ఇక్కడ ఆగిన సందర్భంలో ఎత్రికలవారితో మాట్లాడుతూ మంత్రుల శాఖలకు శాఖాపరికంగా ప్రకటించడం జరిగినవని అయన అన్నారు.

పరిపాలనలో వివిధ శాఖలలో ఆదేశాలిని తొంగింతడానికి కృషి చేయగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

సోమశిల ప్రాజెక్టు

ప్రధానికి నెల్లూరు జిల్లాకు చెందిన 700 మంది విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 26— నెల్లూరు జిల్లాకు చెందిన ఎడు వందలమంది జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి నాయకత్వాన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని 20 కోట్లు ఇచ్చి ఆయిన సోమశిల ప్రాజెక్టును అమలుచేయాలని, దయతలచి ప్రణాళికలో చేర్చాలని కోరారు.

వీరిలో కేంద్రీకరించిన వ్యవహారాల మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ఎ. వంజీవ రెడ్డి కూడా వున్నారు.

ప్రతినిధివర్గం వెళ్లాడుమంది ప్రైవేట్ రైలులో వచ్చారు. వీరిలో జిల్లాకు చెందిన లెజిస్లేటర్స్, పంచాయతీ సమితుల అధ్యక్షులు పురోగామి రైతులు వున్నారు.

జిల్లాలో ఎల్లప్పుడు దుర్భిక్షానికి గురి అవుతూవుండే ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు వల్ల విముక్తిపడడం సౌకర్యాలు లభిస్తాయి.

వీరి అధ్యక్షతను పాదయాత్రతో పరిశీలించగలమని ప్రధాని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంగా విద్యు కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావును, ప్రణాళికా సంఘం సభ్యుడు శ్రీ వెంకటప్పయ్యను కూడా కలుసుకున్నారు.

రైతులకు కల్పించిన మార్కెటింగ్ సౌకర్యాలు

సరిగా వినియోగించుకోవడం లేదని హుజూరునగరులో అధికారి ఆరోపణ

("ఆంధ్రజ్యోతి విలేకరి) హుజూరునగరు, డిసెంబరు 27—

ధాన్యం కొనుగోలు కేంద్రాలు సరిగా పనిచేయడం లేదని ఒక వైపున కొన్ని ప్రాంతాలలో రైతులు ఆందోళన చేస్తుండగా, తమ ప్రాంతంలో ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సరిగా వినియోగించుకోలేకపోతున్నారని ఇక్కడ ఒక అధికారి ఆరోపిస్తున్నారు.

నల్లగొండ జిల్లా క్వారిటీ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. గజేంద్ర విన్న ఇక్కడ మాట్లాడుతూ, ధాన్యం అమ్మకం విషయంలో ఆశ్రద్ధ చూపలేదని రైతులకు విజ్ఞప్తి చేశారు.

నాగార్జున సాగర్ ఎడమకాల్వ అయకట్టులోని హుజూరు నగరు శాఖాలాలో కేంద్ర ఆహార సంస్థ రైతుల వద్దనుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి స్థానిక మార్కెటింగ్ సొసైటీ, ఇతర అనధికార వ్యక్తులను ఏర్పాటు చేసినదని. అయినా, రైతులు తమ వద్దవున్న ధాన్యాన్ని మార్కెట్టు రేటుకు తక్కువగానే మధ్య దళారీలకు ఎక్కువగా అమ్ముతున్నారని అయన అన్నారు.

"మిడి మండిపడం ధాన్యం కలసి మార్కెట్టుకు తెచ్చి మధ్య దళారులు అధిక లాభాలను పొందుతున్నారు. దీనివల్ల మార్కెట్టులో ఎకటించిన అధిక రేటును రైతు పొందలేక పోతున్నారు" అని కూడా అయన చెప్పారు.

కోదాడు వ్యవసాయ మార్కెట్టుకు 50 బస్తాల ధాన్యం మాత్రమే వచ్చినదని. అది కూడా ఎక్కువ భాగం మధ్యదళారీలేనని క్వారిటీ ఇన్‌స్పెక్టరు వివరించారు.

ఈ ప్రాంతంలో కనీసం అయిదు వేల బస్తాల ధాన్యం మార్కెట్టుకు రావలెనని, ప్రభుత్వం ఎర్పరచిన మార్కెటింగ్‌సౌకర్యాలను రైతులందరు వినియోగించుకోవలెనని మార్కెటింగ్ అధ్యక్షులు శ్రీ ఎ. రమణ, కోదాడ సర్పంచ్ శ్రీ కాళయ్య, నాగేశ్వరరావు కోరారు.

శ్రీఆర్. గజేంద్ర విన్న ఇక్కడమాట్లాడుతూ, ధాన్యం అమ్మకం విషయంలో ఆశ్రద్ధ చూపలేదని రైతులకు విజ్ఞప్తి చేశారు.

నాగార్జున సాగర్ ఎడమకాల్వ అయకట్టులోని హుజూరు నగరు శాఖాలాలో కేంద్ర ఆహార సంస్థ రైతుల వద్దనుంచి ధాన్యం కొనుగోలు చేయడానికి స్థానిక మార్కెటింగ్ సొసైటీ, ఇతర అనధికార వ్యక్తులను ఏర్పాటు చేసినదని. అయినా, రైతులు తమ వద్దవున్న ధాన్యాన్ని మార్కెట్టు రేటుకు తక్కువగానే మధ్య దళారీలకు ఎక్కువగా అమ్ముతున్నారని అయన అన్నారు.

"మిడి మండిపడం ధాన్యం కలసి మార్కెట్టుకు తెచ్చి మధ్య దళారులు అధిక లాభాలను పొందుతున్నారు. దీనివల్ల మార్కెట్టులో ఎకటించిన అధిక రేటును రైతు పొందలేక పోతున్నారు" అని కూడా అయన చెప్పారు.

కోదాడు వ్యవసాయ మార్కెట్టుకు 50 బస్తాల ధాన్యం మాత్రమే వచ్చినదని. అది కూడా ఎక్కువ భాగం మధ్యదళారీలేనని క్వారిటీ ఇన్‌స్పెక్టరు వివరించారు.

ఈ ప్రాంతంలో కనీసం అయిదు వేల బస్తాల ధాన్యం మార్కెట్టుకు రావలెనని, ప్రభుత్వం ఎర్పరచిన మార్కెటింగ్‌సౌకర్యాలను రైతులందరు వినియోగించుకోవలెనని మార్కెటింగ్ అధ్యక్షులు శ్రీ ఎ. రమణ, కోదాడ సర్పంచ్ శ్రీ కాళయ్య, నల్లగొండ జిల్లా క్వారిటీ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. గజేంద్ర విన్న ఇక్కడ మాట్లాడుతూ, ధాన్యం అమ్మకం విషయంలో ఆశ్రద్ధ చూపలేదని రైతులకు విజ్ఞప్తి చేశారు.

చర్చికి ప్రారంభోత్సవం

హుజూరునగరు, డిసెంబరు 27 — ఇక్కడ మొన్న క్యాథలిక్‌వారు నిర్మించిన ఇన్నాసివారి దేవాలయ చర్చికి పరంగల్లు మేత్రాన్లు శ్రీ ఎ. బెరెల్లాను ప్రారంభోత్సవం చేశారు.

పాండు ఏ. పాపిరెడ్డి అధ్యక్షతన పరంగల్లు బిషప్ శ్రీ ఎ. బెరెల్లాను సన్మానం చేశారు.

ఉత్సవానికి అమ్మం, హైదరాబాద్, నల్గొండమండి బహుళ సంఖ్యలో పాల్గొన్నారు. హోటరయాడు శ్రీ టి. రాజారెడ్డి వందన సమర్పణచేశారు.

ఈ సంస్థకింద ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలను ఇంగ్లీసు మీడియం తెలుగు మీడియంలో నిర్వహిస్తున్నారు.

కార్మికుల సంఘం

హుజూరునగరు, డిసెంబరు 2.(కోదాడు సమితి మోటారు వర్కర్సు యూనియన్ వారి సభ శ్రీ లక్ష్మీనారాయణ అధ్యక్షతన మొన్న జరిగినది. ఈ కిందివారిని కార్యవర్గంగా ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు : శ్రీ బంధారెడ్డి, ఉపాధ్యక్షులు : శ్రీ వెంకటనారాయణ. కార్యదర్శి : శ్రీ అయోధ్య. సహకార్యదర్శి: శ్రీ ఆర్. రమణ, కోశాధికారి: శ్రీ కాళయ్య.

అధికార కాంగ్రెస్‌తో విలీనం ప్రతిపాదన

పి. ఎస్. పి. జాతీయ సదస్సులో ప్రధాన చర్చనీయాంశం కాగలదట

సబర్మతి (అహ్మదనగర్ జిల్లా), డిసెంబరు 26—

విలీనీకరణ ప్రతిపాదనపై ఎస్. ఎస్. పి. తో చర్చలు విఫలం కావడంతో, తమ పార్టీ విడిగా వుండాలా లేక అధికార కాంగ్రెస్‌తో విలీనం కావాలా అనేది ప్రజాసోషలిస్టు పార్టీకి తెగని సమస్యగా తయారయింది.

పార్టీ భవిష్యత్తును నిర్ణయించే ఈ నెల 27 నుంచి ఇక్కడ జరిగే జాతీయ సదస్సులో నిర్ణయిస్తారు.

అధికార కాంగ్రెస్‌లో విలీనం కావాలని మాదించేవారు పార్టీలో పెద్దమంది వున్నారు.

పార్టీ ఇప్పుడున్న స్థితిలో రాజకీయ రంగంలో గాని, పోషణను కార్యక్రమాల అమలులోగాని తగిన పద్ధతిగా పనిచేయడానికి దని వారి వాదన. ఈ వాదంతోనే అధికార కాంగ్రెస్ పోషణను విధానం అమలులో ఉభయ పార్టీల మధ్య సహకారానికి సంబంధించి అధికార కాంగ్రెస్‌తో చర్చలు జరపాలని ఈ సంవత్సరం ఆరంభంలో బరోడా సమావేశంలో నిర్ణయించారు.

కొంతకాలంగా ఈ విషయమై ఉభయ పార్టీల మధ్య చర్చలు జరుగుతున్నాయి. కాని ఇంకా ఎట్టి ఒప్పందం కుదరలేదు.

అధికార కాంగ్రెస్, పి. ఎస్. పి. ల పోషణిస్టు కార్యక్రమాలలో పెద్ద తేడా లేదని, అందువల్ల విడిగా వుండేకంటే అధికార కాంగ్రెస్‌లో చేరడంవల్లనే తక్కువగా పనిచేయగలమని పనివారికి అనుకూలవర్గం వారు అంటున్నారు.

మైసూరులోని సలవుడు లెజిస్లేటర్స్ అధికార కాంగ్రెస్‌లో చేరడంతో పార్టీలో సీనియర్ నేతగా వచ్చింది. ఈ సంఘటనతో పార్టీ అగ్రనాయకులలో పునరాలోచన వచ్చి, విధానంగురించి పునఃపరిశీలించారు. అయితే విలీనీకరణ ప్రతిపాదనపై ఎవరూ ఇష్టత చూపలేదు. అందువల్ల ఈ సమస్యను నాలుగు రోజుల సదస్సులో ప్రముఖంగా చర్చిస్తారు.

